## రిటైర్డ్ వీఆర్ఏలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు రిటైర్డ్ వీఆర్ఏల విజ్ఞప్తి

ఎమ్మెల్యే విజయుడుకు వినతి అందజేస్తున్న రిటైర్డ్ వీఆర్ఏలు

అయిజ, ఆగస్టు 28 : గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం తీసుకొచ్చిన జీవో.నెం.81, 85 వలన 55 నుంచి 61ఏండ్ల వయస్సు కలిగిన రిటైర్డ్ వీఆర్ ఏలకు ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ సమీపంలో రిటైర్డ్ వీఆర్ఏలు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. జీవో.నెం.81,85 ద్వారా 2,500 మంది వయస్సు మీదపడ్డ వీఆర్ఏలకు ఒక నెల జీతం కూడా అందలేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 600మంది రిటైర్డ్ వీఆర్ ఏలు ఉద్యోగ విరమణ చేశారని, ఉద్యోగ విరమణ చేసిన వీఆర్ఏలకు ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు అందించక పోవడంతో కుటుంబ పోషణ భారమైందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎం పీపీ ప్రహ్లాదరెడ్డి, బీఆర్ఎస్ నేతలు మల్లికార్జున్‌రెడ్డి, రవిరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలని ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నాచేస్తున్న వీవోఏలు

గద్వాల, ఆగస్టు28: వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ, నర్సింహ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న కార్మికులతో సీఐటీయూ, వీవోఏ ఉద్యోగ సంఘం పిలుపు మేరకు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి పదిలక్షల ప్రమాద కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యా సంఘాల నాయకులు అంజి, కృష్ణవేణి, తులసి, లక్ష్మన్న, తిమ్మప్ప, తిరుమల్, శ్రీను, ప్రకాశ్, మహేశ్, సురేశ్, చంద్రాములు, వెంకటేశ్, ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి మాతకు సరస్వతీ లాకెట్ వితరణ

బంగారు లాకెట్ అందజేస్తున్న భక్తులు

అలంపూర్, ఆగస్టు 28 : జోగుళాంబ శక్తి మాతకు ఏపీ రాష్ట్రం కడప జిల్లాకు చెందిన చంద్రమౌళి దంపతులు 13.300గ్రాముల బంగారంతో తయారు చేసిన సరస్వతీ దేవీ లాకెట్‌ను బుధవారం వితరణ చేశారు. ఈ ఆభరణం విలువ రూ.10లక్షల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. వీరు గతంలో కూడా అలంపూర్ ఆలయానికి మహాంకాళీ, మహాలక్ష్మీ దేవతల లాకెట్లు వితరణ చేసినట్టు ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఈవోతో పాటు ఆల య ప్రధాన అర్చకులు ఆనంద్‌శర్మ, సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్యచారి, బ్రహ్మయ్యచారి పాల్గొన్నారు.

## అగ్గిపెట్టే ఇవ్వనందుకు వ్యక్తిపై దాడి

కొత్తకోట, ఆగస్టు 28 : మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటన మండలకేంద్రంలోని శిల్ప వైన్స్ వద్ద చోటుచేసుకున్నది. కొత్తకోట ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం వడ్డెవాట గ్రామానికి చెందిన పాత్లావత్ ఆంజనేయులు నాయక్ కొత్తకోటలోని శిల్ప వైన్స్‌లో బీరు తాగుతుండగా పక్కనే ఉన్న ఇద్దరు యువకులు సిగరేట్ వెలిగించేందుకు ఆంజనేయులును అగ్గిపెట్టే అడిగారు. అందుకు ఆంజనేయులు తన వద్ద లేదని సమాధానం చెప్పారు. దీంతో వారిమధ్య గొడవ ప్రారంభమైంది. వీరితో నాకేందుకులే అని ఆంజనేయులు వైన్స్ షాపులోనే మరోచోటుకు వెళ్లాడు. అంతలోనే ఆంజనేయులు వద్దకు ఆ ఇద్దరు యువకులు ఆనంద్, ప్రణయ్ వచ్చి అగ్గిపెట్టే లేదంటావా అంటూ మళ్లీ గొడవకు దిగారు. రోడ్డుపై అటుగా వెళ్తున్న శ్రీశైలం అనే యువకుడిని ఆనంద్ పిలుచుకొని వచ్చి ముగ్గురు కలిసి ఆంజనేయులు నాయక్‌పై దాడికి పాల్పడ్డారు. దాడి చేస్తుండగా దెబ్బలకు తాళలేక పరుగెత్తిన వదలకుండా దాడి చేశారు. స్థానికులు కల్పించుకుని విడిపించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆంజనేయులు నాయక్‌ను స్థానికులు దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం బాధితుడు కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
I, **MOHAMMED JAHANGIR,** R/o H.No.5-7-30/28, Old Palamoor Mahabubnagar Town & Dist., MY old name is **MOHAMMED JAHAAGEER.** I have changed my name as **MOHAMMED JAHANGIR.**

**CHANGE OF NAME**
I, **VAVILLA YADESHWAR REDDY,** R/o H.No.14-3-81/2/A/1, Balaji Nagar, Near JPNES Collage, Mahabubnagar Town & Dist., MY old name is **VAVELLA YADEHWAR REDDY.** I have Changed my name as **VAVILLA YADESHWAR REDDY.**

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**FARM PLOTS SALE**
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# హాకీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకరావాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 28 : మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడా భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల వద్ద ఉన్న మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా భవనాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. భవనం మొత్తం కలియ తిరిగి మంచి భవనాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదని యువజన క్రీడా శాఖ అధికారి సుధీర్‌రెడ్డిని ప్రశ్నించారు. భవనంలో కొన్ని మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు, బాడ్మింటన్ ఉడన్ కోర్టు కిటికి అద్దాలు మరమ్మతు చేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం హాకీ అకాడమీ క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. అకాడమీలో వసతులు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంటుంది, ప్రతి రోజూ పాఠశాలకు వెళ్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు , క్రీడా సామగ్రి, ప్రహరికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని యువజన సంక్షేమ అధికారిని ఆదేశించారు.

### సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్

బుధవారం చిట్యాల గ్రామ శివారులోని జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో తరగతి గదులు, ఆహార నిల్వల గదిని పరిశీలించారు. ఫుడ్ కమిటీ మానిటర్‌లతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణంపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పీఈటీ సురేందర్‌రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గురువయ్య, డీసీవో మేఘా రావు, విద్యార్థులు ఉన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కల్టెర్

### ఎంబీలు అందజేయాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 28 : అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయిన వాటికి బిల్లు పెమెంట్ కోసం ఎంబీలు (కొలత పుస్తకాలు) అందజేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 333 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు ప్రారంభించి దాదాపు అన్ని పూర్తయ్యాయని వాటికి సంబంధించిన బిల్లు చెల్లించేందుకు ఎం.బీలు ఇవ్వాల్సిందిగా ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా చిన్న చిన్న పనులు ఎక్కడైనా పెండింగ్ ఉంటే వారంలో పూర్తిచేయాలని సూచించారు. బిల్లులు ఇచ్చేటప్పుడు ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ కమిటీ సంతకంతోపాటు నాడు నేడు ఫొటోలు జత పర్చాలని సూచించారు. సెప్టెంబర్ 5వ తేదీలోపు బిల్లులు పెమెంట్ ప్రక్రియ పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, రోడ్డు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ దేశ్యనాయక్, టీఎస్‌డబ్ల్యూఐ డీసీ కార్యనిర్వహక ఇంజినీర్ శ్రీనివాస్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

తాటికుంటలో సర్వే చేస్తున్న ఏవో రాజశేఖర్

# రైతుల వివరాల సేకరణకు ఇంటింటి సర్వే

మల్దకల్, ఆగస్టు 28 : రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించటానికి వ్యవసాయాధికారులు బుధవారం ఇంటింటి సర్వేను చేపట్టారు. మల్లెంబొడ్డి, విఠలాపురం, కుర్తిరావుల చెర్వు, శేషంపల్లి, తదితర గ్రామాల్లో ఏవో రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రేషన్ కార్డు లేని వారి వివరాలను సేకరిస్తున్నామన్నారు. తమకు రీజినల్ బ్యాంక్ అధికారుల నుంచి ప్రత్యేకంగా లబ్ధిదారుల లిస్టు వచ్చిందని దాని ప్రకారమే సర్వే చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతు పాస్‌బుక్, ఆధార్ , బ్యాంక్ పాస్‌బుక్కులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ఏఈవోలు ఖాజా, కిశోర్, రాహుల్ పాల్గొన్నారు.

### నేటినుంచి ఊరూరా సర్వే

అయిజ, ఆగస్టు 28 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2 లక్షల రుణమాఫీ అందరికీ కాలేదనే ఉద్దేశంతో అర్హులను గుర్తించేందుకు గురువారం నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఊరూరా సర్వే చేపట్టనున్నట్లు ఏవో జనార్దన్ బుధవారం తెలిపారు. రూ.2 లక్షల లోపు బ్యాంకుల ద్వారా రుణం పొంది, ప్రభుత్వం చేసిన రుణమాఫీలో పలు కారణాలతో రుణం మాఫీ కాకపోవడంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నుంచి పలు రకాల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ఆన్‌లైన్ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.29న ఎక్లాస్‌పురం, దేవబండ, బింగిదొడ్డి, 30న, తూంకుంట, యాపదిన్నె, 31న మేడికొండ, పులికల్, సెప్టెంబర్ 2న కుటుకనూర్, సింధనూర్, టీటీదొడ్డి, 3న భూంపురం, ఉత్తనూర్, సంకాపురం, 4న చిన్నతాండ్రపాడు, కేశవరం, వేణిసోంపురం, ఉప్పల, ఉప్పల క్యాంప్, 6న జడదొడ్డి, వెంకటాపురం, 9న అయిజ, 10న అయిజ పట్టణంలోని రైతువేదికలో ధ్రువీకరణ పత్రాలను రైతుల నుంచి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

### రేషన్‌కార్డులు లేని రైతులకు స్వీయ ధ్రువీకరణ

గట్టు, ఆగస్టు 28 : రూ.2లక్షలలోపు పంట రుణం ఉండి రేషన్‌కార్డులు లేని రైతుల నుంచి వ్యవసాయాధికారులు స్వీయ ధ్రువీకరణ చేస్తున్నారు. కుటుంబంలో అందుబాటులో ఉన్న అందరినీ వ్యవసాయ కార్యాలయానికి పిలిపిస్తున్నారు. కుటుంబసభ్యుల ఆధార్‌కార్డుల జిరాక్స్ ప్రతులను తీసుకుంటున్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల ఫొటోను మొబైల్‌లో తీసుకొని అప్‌లోడ్ చేస్తున్నారు. మండలంలోని ఏఈవోలు ఇదేపనిలో నిమగ్నమయ్యారు.

## పట్టణ పరిశుభ్రతపై దృష్టి సారించాలి

అయిజ, ఆగస్టు 28 : పట్టణంలోని ఏ వార్డులో చూసినా అక్కడక్కడా పారిశుధ్యం లోపించిందని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పరిశుభ్రతపై దృష్టి సారించాలని కమిషనర్ లక్ష్మారెడ్డిని బీజేపీ నాయకులు కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. గతవారంలో కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, దీంతో ప్రజలు వ్యాధులబారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టేలా చూడాలన్నారు. అలాగే కొత్త బస్టాండ్ సమీపంతో పాటు పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగడం లేదని, చీకట్లో విష పురుగు లు, సర్పాలు సంచరించే అవకాశం ఉంటుందని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలో పారిశుధ్యం, వీధి దీపాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల అర్బన్, ఆగస్టు 28 : 2024-25 ఏడాదికి సంబంధించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల అవార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. 6నుంచి 18ఏండ్ల లోపు బాలబాలికలు వివిధ రంగాల్లో సృజనాత్మకత, అభ్యాస వాతావారణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతిక, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలబాలికలకు బాలశక్తి పురస్కార అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. అవార్డుల కోసం ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### హంపయ్య సేవలు మరవలేనివి

గద్వాల అర్బన్, ఆగస్టు 28 : రిటైర్డ్ ఉపాధ్యాయుడు హంపయ్య విద్యార్థుల భవిష్యత్ కోసం చేసిన సేవలు మరువలేనివని విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులు కొనియాడారు. జిల్లా కేంద్రానికి చెందిన హంపయ్య(92) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఈ క్రమంలో విద్యార్థి, ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ 1950 ఏడాదిలో ఉపాధ్యాయుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి 1990 ఉద్యోగ విరమణ చేశారన్నారు. అనంతరం ప్రైవేట్ కాలేజీలో ఆంగ్ల అధ్యాపకుడిగా తిరిగి బోధనావృత్తిని ప్రారంభించి అంచెలంచెలుగా ప్రిన్సిపాల్ వరకు ఎదిగారు. హంపయ్య బోధనలో మూడు తరాల వారు విద్యను అభ్యసించినట్లు గుర్తు చేశారు.

### బాధిత కుటుంబానికి రావుల ఆర్థిక సాయం

వనపర్తి టౌన్, ఆగస్టు 28: జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గొల్ల పెద్ద బాలయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం మృతుని ఇంటికి వెళ్లి మృతుడి భార్య మనెమ్మకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం యాదవ సంఘ భవనంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట రమేశ్‌గౌడ్, నందిమల్ల ఆశోక్, ఎం.డీ గౌస్, రమేశ్, మాధవ్‌రెడ్డి, ధర్మానాయక్, ఫజల్, ఖాదర్, బాలయ్య, ఉన్నారు.

### దాతలు సహకరించాలి

అమరచింత, ఆగస్టు 28: పట్టణంతో పాటు గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని అందుకోసం దాతలు ముందుకొచ్చి పోలీసులకు సహకరించాలని ఎస్సై సురేశ్ కోరారు. బుధవారం ఆయన మండలంలోని మాస్తీపూర్ గ్రామంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్, మొబైల్ గెమ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై పోలీస్‌స్టేషన్ ఆవరణలో అవగాహన కల్పించారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గోపాల్‌పేట, ఆగస్టు 28 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..మండల కేంద్రానికి చెందిన పుల్లయ్య యాదవ్‌కు చెందిన ట్రాక్టర్‌లో డ్రైవర్ శివ బుధవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై తెలిపారు.

# విద్యుత్ పోరాట అమరుల త్యాగం చిరస్మరణీయం

వనపర్తి టౌన్, ఆగస్టు 28: విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ప్రాణాలు అర్పించిన పోరాట అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సీపీఐ నేతలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో అమరవీరులకు నివా ళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు మాట్లాడుతూ ఆగస్టు 28,2000 ఏడాదిలో హైదరాబాద్ బషీరాబాద్‌లో విద్యుత్ చార్జీల పెంపుపై వ్యతిరేకంగా చేసిన పోరాటంలో విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణలు పోలీసు కాల్పుల్లో అమరులయ్యారని గుర్తుచేశారు. కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.కళావతమ్మ, పృథ్వీనాథం, రమణ, కాకం కాశన్న, కాశి, జయమ్మ, శిరీష, బీఆర్ఎస్ నాయకులు రాగి రాంచంద్రయ్య పాల్గొన్నారు.

### అమరులకు ఘన నివాళులు

మదనాపురం, ఆగస్టు28 : విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి లకు బుధవారం సీపీఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

అమరచింతలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు చెన్నయ్య మాట్లాడుతూ ఆగస్టు 28, 2000లో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడిలో ముగ్గురు వీరులు అమరులయ్యారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నయ్య, ప్రసాద్, వెంకటేశ్, సత్యనారాయణ, చిరంజీవి పాల్గొన్నారు.

సద్దలోనిపల్లిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా రథోత్సవం

మల్దకల్ , ఆగస్టు 28 : మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీకృష్ణస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు స్వామి వారి ఆలయం నుంచి గ్రామంలోని దశమికట్ట వరకు రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడురోజుల పాటు కొనసాగిన ఉత్సవాలు బుధవారం సాయంత్రం 5 గంటలకు పారువేట, పద్యాలు, సర్కారి సేవ, తీర్థ ప్రసాదం వితరణలతో ముగిసినట్లు ఆల య ఈవో పురేందర్ తెలిపారు.

## జానపద కళలను కాపాడుకుందాం

అయిజ రూరల్, ఆగస్టు 28 : గ్రామాల్లో జానపద కళలను కాపాడుకోవాలని జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదాచారి, సంకాపురం తిమ్మప్ప పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంకాపురం గ్రామంలో జోగుళాంబ గద్వాల జిల్లా జానపద కళాకారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం కళాకారులను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాలుగా ఆదుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి పర్థిపురం ఆంజనేయులు, కోశాధికారి రాజు, అయిజ, రాజోళి, వడ్డేపల్లి అధ్యక్షులు గోవిందుగౌడ్, వెంకటేశ్వర్లు యాదవ్, వెంకట్రాములు, జానపద కళాకారులు నర్సింహాచారి, ఉరుకుందు, లక్ష్మీకాంతం, ఓంకార్, వసూరప్ప, ఉత్తనూరి, ఇందువాసి ఆంజనేయులు, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ

వనపర్తి టౌన్, ఆగస్టు 28 : యువత మాదకద్రవ్యాల వైపు మరలకుండా దేశ నిర్మాణం వైపు దృష్టి సారించాలని అందుకు కావాల్సిన మార్గదర్శకాలను రూపొందించుకోవాలని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వీఎస్ రాజు, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ కళాశాలలో ఫస్ట్, థర్డ్ ఇయర్ విద్యార్థులకు ఒకరోజు ఓరియేంటేషన్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో షీటీమ్ ఎస్సై అంజద్, అసోసియేటెడ్ ప్రొఫెసర్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌బీఐ చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులుశెట్టి ఎంపికపై సంబురాలు

అలంపూర్, ఆగస్టు 28 : మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి ఎస్‌బీఐ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామంలో మిత్రులు, శ్రేయోభిలాషులు మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకొన్నారు. మారుమూల గ్రామం నుంచి అత్యున్నత స్థా యికి చేరుకున్న ఆయన చిన్ననాటి అనుభవాలు, జ్ఞాపకాలను మిత్రులు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో మిత్రులు జమ్మన్న, సోమశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, శివప్రసాద్, తిరుమల్, నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయరాంరెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి, మానవపాడు ఎస్‌బీఐ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంబురాలు చేసుకుంటున్న మిత్రులు, గ్రామస్తులు

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గద్వాల, ఆగస్టు 28: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం గట్టు మండలంలోని అరగిద్ద గ్రామానికి చెందిన జయమ్మ చికిత్స నిమిత్తం మంజూరైన రూ.60వేల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రా మన్‌గౌడ్, రాజశేఖర్, విజయ్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణగౌడ్, గోవింద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## నేడు క్రీడా దినోత్సవం

గద్వాల, ఆగస్టు28 : హాకీ దిగ్గజం స్వర్గీయ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకుని 29వ తేదీ గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 6:30 గంటలకు ఇండోర్ స్టేడియంలో ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 7గంటలకు స్వర్ణ పతక విజేతలకు, జాతీయ స్థాయి తైక్వాండో రిఫరీగా ఎంపికైన సభ్యుడికి సన్మ